ఒక్క మంచి రాజు

పి. సత్యవతి

పడమటి ఆకాశం పాటలత్వం పలుము కుంటూన్న వేళ, ఎండ తేజస్సు కోల్పోయి నీరసంగా, కిటికీలోనుంచి లోపలికి వచ్చి అదృశ్యమై పోతూన్నప్పుడు కిటికీ దగ్గర నిలబడి తల దువ్వుకుంటూ అలవాటుగా ఎదుటి మేడ వైపు చూసింది సుందరి

సాయంకాలం చేయవలసిన పనులన్నీ ముగించుకుని. ఎంతకీ ఇంటికి చేరని సూర్యారావుకోసం ఎదురుచూస్తూ అక్కడి ఆ కిటికి దగ్గరే గంటలకొద్ది నిలబడుతుంది సుందరి - అలా నిలబడీ నిలబడీ ఆమె కాళ్ళు నెప్పిపుట్టి. విసుగుతో వెళ్ళి మంచం మీద వాలి, అప్పటికి పదిసార్లు చదివీచదివీ అలసిపోయిన ఓ పాతపత్రిక తీసుకుని మళ్ళీ పారాయణం మొదలుపెట్టినప్పుడు, చెక్కమెట్లమీద చెప్పుల చప్పుడౌతుంది- అదే సూర్యారావు పాదధ్వని-

లేచి తలుపు తీస్తుంది.

"ఇవ్వాళా ఇంతే-" అన్నట్లు విసుగ్గా అతని మొహంలోకి చూసి, లాంఛన ప్రాయంగా ఓ చిరునవ్వు అతని మొహాన పారేసి, మూడుగంటలవేళ కలిపి ఫ్లాస్కులో పోసిన కాఫీ అతనికి అందిస్తుంది.

అది చల్లారిపోయిందో ఫ్లాస్కులో పోసినందువలన వాసనేవస్తోందో ఎప్పుడూ గమనించదు సుందరి. ఆమాట కొస్తే సూర్యారావూ గమనించడు. ఆమె ఇచ్చిన కాఫీని దేవుడి ప్రసాదంలాగ స్వీకరించడమే అతనికి అలవాటు.

ఇవాళా అలాగే కిటికీ దగ్గర నిలబడి

తల దువ్వుకుంటూన్న సుందరికి ఎదుటి డాబా మీద ఏదో హడావుడి జరుగుతున్నట్టు తోచింది.

డాబా మీద షామియానా వేశారు.

షామియానా క్రింద కుర్చీలో బల్లలూ వేస్తున్నారు. ఫ్లవర్ వాజులు అమరుస్తున్నారు. తెల్ల దీపాలు వెలిగాయి- గాజు గ్లాసులు- పింగాణీ ప్లేట్లూ సర్దారు.

అక్కడ జరగబోయే పెళ్ళి సుందరికి తెలిసింది.

సూర్యారావు ఎంతకీ ఇంటికి రాని వేళ ఇలాంటి వెన్నో ఆ కిటికీ దగ్గర నిలుచుని చాలా సార్లు చూసింది సుందరి.

విశేషం అర్థమైనా సంబంధం తెలీలేదు ఆమెకి. కుతూహలంగా తనకి పెళ్ళిలో కొని ఇచ్చిన కుర్చీ లాక్కుని అక్కడే కూర్చుంది.

సుందరికి వివాహమై ఏడాది కావస్తోంది – సూర్యారావు గవర్నమెంటులో గుమాస్తా. అతని సంపాదనతో వుండడానికి చిన్న ఇల్లూ కడుపునిండా తిండి- ఒంటికి అవసరమైన బట్టా సమకూరుతూనే వున్నాయి ఇంకా పిల్లలు లేకు గనుక. అయితే అతను ఆఫీసు టైమయ్యాకనే సరాసరి యింటికి రాడు. ఏం చేస్తాడో సుందరికి తెలియదు. ఆమె ఏన్నోసార్లు అడిగింది. ఒకసారి ఎం. ఎ. పరీక్షకి చదువుతున్నానన్నాడు – "ఇంట్లో చదవరాదా?" అన్నది. అప్పటినుంచీ అతను ఏమీ చెప్పలేదు.

స్నేహితుల గదిలో చదువుతున్నాడు కాబోలు. అతని దగ్గర పుస్తకాలేం కనపడవు. పది ప్రశ్నలకీ ఒక జవాబే చెబుతాడు. అతడి మనస్తత్వం సుందరికి నచ్చదు-అయినా ఆమె అతడిని ఏమీఅనదు.

తల్లితండ్రుల చెప్పులు ఎన్నో జతలు అరిగిన మీదట – అరేళ్ళు దూరా విచారించిన మీదట, తగుమాత్రం కట్నంతో అమిరిన సంబంధం సూర్యారావుది పెళ్ళి కావడమే అదృష్టం అని నమ్మింది సుందరి- పెద్ద చెల్లికి ఇంకా సంబంధమే కుదరలేదు మరి.

వాళ్ళు పడుతూన్న ఇబ్బందులు చూస్తూనే వుంది గదా! తన కిష్టమైనప్పుడు ఏ అదికారమో ఆమెని సినీమాకి తీసుకు పోతాడు సూర్యారావు- ఆ మూడంతస్తుల మేడదిగి పేదల ప్రపంచంలో అడుగుపెడుతుంది సుందరి- అప్పుడు కాసేపు ఊపిరాడుతున్నట్లు- గాలి పెలుగూ అనుభవిస్తూన్నట్లు సంతృప్తికలుగుతుంది. మళ్ళీ సుందరంపల్లి సుబ్బమ్మగారి తాలూకు మూడంతస్తుల మేడ- అందులో పదహారు వాటాలు ఆ పదహారు వాటాల్లో ఒకటైన రెండు గదుల పంజరంలోకి ప్రవేశిస్తుంది సుందరి.

ప్రొద్దున్నే సూర్యారావుకి టిఫిన్, భోజనం అతని స్నానానికి వేడినీళ్ళు- అతని చొక్కాకి బొత్తాములు - క్షవరానికి అద్దం - దువ్వెన - తుడుచుకుండికి తువ్వాలు-బూట్లకి పాలిష్.

భార్య సిన్సియర్‌గా పని చేస్తే సూర్యారావుకి చాలా ఇష్టం. సుందరి మితభాషిత్వం సూర్యారావుకి చాలా ఆనందం- ఇది భర్త గురించి ఆమె అభిప్రాయం. అతను ఆఫీసుకి వెళ్ళాక హాయిగా స్నానం చేస్తుంది సుందరి-అద్దంముందు నిలబడి జడ అల్లుకుంటుంది.

ఒకటే కూర్చుని భోజనం చేస్తుంది.

అపైన కిటికీ దగ్గర కూర్చుంటుంది.

ఎదురుగా గులాబీరంగు డిస్టెంపర్ వేసిన మేడ.

ఆ మేడ అద్దెకిచ్చే మేడకాదు- అది శర్మ అండ్ శర్మ కంపెనీ మేనేజింగ్ పార్టనర్ది. ప్రహరీ చుట్టూ అశోకచెట్లు- గరాజ్‌లో నల్లగా మెరిసే కారు- వాకిట్లో ఫూర్కా - వరండాలో అల్సేషియన్-

బాల్కనీలో శర్మగారి కోడలు-ఫ్యాషన్ మోడల్‌లాగ క్షణం తళుక్కుమని లోపలికి వెడుతుంది- ఆవిణ్ణి చూడ్డం సుందరికి కాలక్షేపం -

మార్కెట్లోకి ఎన్ని రకాల చీరలు వస్తున్నాయో అవి ఎలా ఎలా వుంటాయో సుందరికి తెలీదు. కానీ యిప్పుడు ఈవిణ్ణి చూస్తుంటే. సూర్యుడిముందు దివిటీలాగ తనూ తన దుస్తులూ చూసి మనస్సు చివుక్కుమంటూ వుంటుంది ఆమెకి. స్లీవ్‌లెస్సు జాకెట్లు – ఒక్కోసారి పెద్ద ముడి–ఒక్కోసారి విరబోసిన జుత్తు–ఒక మాటు పొడుగాటి జడ–రకరకాల దుస్తాబులతో ఆవిడ సినిమా తారలాగ కళ్ళు మిరుమిట్లు గొలుపుతూ వుంటుంది.

ఆవిడ గోళ్ళరంగు దగ్గర్నుంచీ–పాదరక్షల వరకూ ఏ రోజు ఎలా వుండేది క్షుణ్ణంగా గమనించి గుర్తుపెట్టుకుంది సుందరి -

ఇంక ఆమె భర్త. అతనిపేరు శరత్ బాబు కాబోలు- హిందీ సినిమా హీరోలాగ వుంటాడు- అతనూ క్షణానికో వేషం వేస్తాడు– ఎప్పుడూ ఇంట్లోనే వుంటాడు– ఆవిడంటెత అదృష్టం!!

వాళ్ళిద్దరూ బాల్కనీలో ప్రక్క ప్రక్కన కుర్చీల్లో కూర్చుని కాఫీత్రాగుతూ ముచ్చట్లాడుతూ- సినీమాకి పెడుతూ, క్లబ్బుకి వెడుతూ ఎన్నో రకాలుగా కనిపిస్తారు.

ఆవిణ్ణి పరీక్షగా చూసినప్పుడు సుందరికి అ పించింది.

ఆవిడ ధరించే లాంటి దుస్తులు. ఆభరణాలు ధరించి, అలాంటి వాతావరణంలో తాను వుంటే ఆమెకన్న తనే అందంగా వుండేదేమో! దేనికైనా డబ్బే ఆధారం కదా! పగలంతా ఎదురింటి జంటను చూసి చూసి నిద్రలోకి జారి పోయినప్పుడు సుందరికి రకరకాల కలలు వచ్చేవి–తనూ సూర్యారావూ అలాంటి మేడలో – నల్లటి కారులో–బీచ్ వడ్డున.

బాల్కనీ చివర–తోటలో–

జరిగేనా అలాంటి దెప్పుడైనా?

నవ్వొస్తుంది ఆమెకి.

కనీసం ఆదివారంనాడు కూడా తన సరసన కూర్చుని కబుర్లు చెప్పడు సూర్యారావు. హెడ్ క్లర్కుగారింట్లో చిన్నపనివుందనో హనుమంతరావుతో మాట్లాడాలనో. పేకాటతోనో కాలక్షేపంచేసి వస్తాడు. సుందరిది ఒంటరి జీవితం – ఆ ఒంటరి జీవితంలో ఆమెకు ఎదురింటిమేడ, అందులో మనుష్యులే తోడు– వాళ్ళు ఆమెతో మాట్లాడకపోయినా. వాళ్ళని చూడటం ఒక్కటే ఆమెకు చాలు–

ఎదుటి మేడమీద పార్టీ ప్రారంభం అయింది. గ్రామఫోన్ రికార్డులు వస్తున్నాయి. ఆవిడ–తార అందాం ఆవిడ పేరు. తార వచ్చింది - జరీపూల బెనారస్ పట్టుచీరె– అదే రంగు నగలు– పెద్దముడి– అందులో ఒక్క గులాబి పూవు.

ఒక టేబిల్‌మీద కేక్ పెట్టారు. దానిపైన క్యాండిల్స్ వుంచారు–వెలిగించారు–

అతను వచ్చాడు – అతడంటే శరత్ బాబు – బాబు అందాం అతడిని – బాబు క్యాండిల్స్ ఆర్పేశాడు– కేక్ కోశాడు.

అందరూ చప్పట్లు చరిచారు–

హ్యాపీ బర్త్‌డే టూ యూ—

ఇలాంటి దృశ్యాలు సినీమాల్లో చూసింది సుందరి.

ఆ రోజు శరత్ బాబు పుట్టినరోజని ఆమెకి అర్థం అయింది. వుండీ వుండి పెద్ద కెరటం వొచ్చి వొడ్డుకి ఢీకొని విరిగిపడ్డట్లు నవ్వు- గ్లాసులు నిండుతున్నాయి- డబ్బులు మ్రోగుతున్నాయి– ఆవిడ- అంటే తార– తార చేతిలో వుంది గ్లాసు – ఆమె నడుముచుట్టూ చెయ్యి వేసి నడిపించుకువచ్చి టేబిల్ దగ్గర కూర్చోపెట్టాడు అతను గ్లాసులో ద్రవంపోశాడు - ఐస్ వేశాడు – అతని విశాలహృదయానికి దూరంనుంచి చేతులు జోడించింది సుందరి.

అక్కడ దృశ్యాలు చూస్తున్నకొద్దీ– ఆమెకి విరసం రాసాగింది– తను బ్రతుకుతూన్న నిస్సారమైన జీవితంపట్ల తన భర్త నిర్లిప్తమైన ధోరణిపట్ల, తన జాతకంపట్ల ఆమెకి విరక్తి కలగసాగింది.

డబ్బులేక పోతేనేం – సూర్యారావు

తనతో చనువుగా వుండకూడదా? తన ప్రక్కన కూర్చుని కబుర్లు చెప్పకూడదా? తనని వెంట తీసుకుని ఎక్కడికైనా వెళ్ళకూడదా? శరత్ బాబుకి డబ్బు లేకపోయినా అతను తారని ఎంతగానో ప్రేమించేవాడు.

సుందరికి నిద్ర వస్తోంది. కళ్లు మూసుకుపోతున్నాయి. తను ఇంకా భోజనం చెయ్యలేదనీ, సూర్యారావు ఇంకా ఇంటికి రాలేదనీ ఆమెకి గుర్తురావడంలేదు.

మత్తు ఆవరిస్తున్నది-

ఆ మత్తులోనే తలుపు చప్పుడు విని వెళ్ళి, తలుపు తీసింది.

"ఏం అంత నిద్ర పట్టిందా; పావుగంటై తలుపు కొడుతున్నాను-" లోపలికి వస్తూ, ఆమె మొహంలోకి పట్టి చూస్తూ అన్నాడు సూర్యారావు- ఆ క్షణంలో అతన్ని చూస్తే అసహ్యం వేసింది సుందరికి- అయినా. తన మొహం అతనికి కనపడనివ్వకుండా వెనక్కి తిరిగి" విసటళ్ళేడు." అని గొణిగింది- అతను కుర్చీలో కూర్చుని బూట్లు విప్పుకుంటున్నాడు - ప్రక్క వాటాలో పాత గోడ గడియారం ఎన్నో గంటలు కొట్టింది - పదకొండో-పన్నెండో.

మళ్ళీ కిటికీలోనుంచి చూసింది సుందరి- అక్కడి హుషారు ఏమాత్రం తగ్గలేదు.

సూర్యారావు బాత్ రూంలోకి వెళ్ళాడు. సుందరి కంచాలు పెట్టి భోజనం పట్టించడానికి వుపక్రమించింది

"నువ్వు తినకపోయావా? ఇంత సేపూ ఏం చేశావు. వుట్టి పుణ్యానికి ఆరోగ్యం పాడు చేసుకోడం- తెలివితక్కువ" సూర్యారావు చిరాకు పడ్డాడు.

ఏం మనిషి! తను ఒక్కతే కూర్చుని తినడానికి బ్రతుకుతూన్నట్లు రోజూ భోజనం చేస్తూనే వున్నది. అతని సరసన కూర్చుని తాను భోజనం చేయడం అతని కిష్టం వుండదా?

సాయంత్రంనుంచీ తాను చూసిన దృశ్యాలన్నీ సూర్యారావుతో చెప్పాలని తహతహలాడింది—

భోజనాలయాక సూర్యారావు మంచం పైన వాలాడు-సుందరి మళ్ళీ కిటికీ దగ్గర నిలబడింది,

"ఇంకా ఆ కిటికీ దగ్గరేం చూస్తావు- లైటుతీసి పడుకుందూ-" అన్నాడు భర్త- తనసారి అతని కంఠంలో కాస్త మృదుత్వం తొంగిచూసింది.

ఆ మృదుత్వంయొక్క పరమార్థం ఎరిగిన సుందరికి మళ్ళీ భర్తపైన కోపం వచ్చింది-"ఒట్టి...." అనుకుంది-అయినా అతని ఆజ్ఞకి బద్ధురాలై, చెప్పిన పని చేసి బుద్ధిగా వెళ్ళి పడుకుంది.

ఎదురింట్లో పుట్టినరోజుట - ఒకటే సందడి - "అయినా ముప్పై ఏళ్ళ వాడికి పుట్టినరోజు పండగేమిటి! అదృష్టం" అన్నది. రెండు నిమిషాలాగి - అప్పటికి కాని ఆమె తనని రిరలేదు _

"డబ్బుతో పాటు అన్నీ వుంటాయి కదా- వాళ్ళకేమిటి బోలెడు- నిల్లడబ్బు - త్రాగడానికీ-పేకాట ఆడ్డానికి-రేసులు చూడ్డానికీనూ" అన్నాడు అతను- భర్త, తనసంభాషణపట్ల ఆ మాత్రం సుముఖత చూపడం కొంచెం ఆశ్చర్యంగా అనిపించింది. అయినా హుషారు తెచ్చిపెట్టుకుంటూ:

దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యము

హస్తప్రయోగం, అవయవం చిన్న దగుట. అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టం నపుంసకత్వం. ఉబ్బసం, కుష్ఠు బొల్లి. చర్మవ్యాధులు, కడుపు నొప్పి. చెవుడు పోస్టుద్వారాకూడా చికిత్స చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల, డా॥ దేవర. టి. బి. రోడ్, ఫోన్ : 551 తెనాలి. బ్రాంచి 9-D, శివాజీస్ట్రీట్, మద్రాస్-17

"వాళ్ళిద్దరూ చాలా అన్యోన్యంగా వుంటారు. కలిసి సినీమాలు చూస్తారు. కబుర్లు చెప్పుకుంటారు. భోజనం చేస్తారు" అన్నది.

అలా అన్నప్పుడు ఆమె కంఠంలో ధ్వనించిన నిష్ఠురం విని:

తీరిక వున్న వాళ్ళకి అన్నీ వుంటాయి సుందరీ - వాళ్ళకి కాలం ఖర్చుపెట్టడం సమస్య. మనకి కాలం కలసి రావడం సమస్య చూడు-పగలంతా తీరిగ్గా కూర్చుంటావు - తారనీ. ఆమె మొగుణ్ణీ చూసి దిగులు పడుతూ కూర్చోకపోతే ఏ మెట్రిక్ పరీక్షకో కట్టకూడదూ చదువుకుంటే కాలక్షేపం అవుతుందీ- ఒంటికి మంచిదికదా!"

ఈసారి సుందరి మరింత ఆశ్చర్యపడింది- ఈ సలహా ఇతను తనకి పూర్వమే ఎందుకివ్వలేదు తను తారని చూసి దిగులు పడుతోందని ఎలా తెలిసింది!

తెలిసిగలవాడు సుమా! పైకి కనపడడు-

"ఏమిటి! మాట్లాడవు - రేపటి నుంచి చదువుకోడం మొదలు పెట్టు-" అన్నాడు మళ్ళీ అతనే.

"ఏదైనా చెప్పండి- వాళ్ళది అనుకూల దాంపత్యం-" అని గొడకేసి తిరిగింది సుందరి.

"మనది కాదంటావా?" నవ్వాడు సూర్యారావు.

ఆ ప్రశ్నకి సమాధానం చెప్పడానికి భయం వేసింది సుందరికి.

"ఇంక పడుకో - అలసి పోయావు చాలా" అని నిద్రలోకి జారిపోయాడతను.

ఎదుటి మేడ మీద లైట్లు ఆరిపోయాక కూడా సుందరికి నిద్ర రాలేదు.

ఎంత చిత్రమైన వాడు ఈ సూర్యారావు.

వారం రోజులు గడిచాయి.

ఆ రోజు ఆఫీసుకి వెడుతూ 'సాయంత్రం నేను నాలుగు గంటలకే వస్తాను - పని పూర్తిచేసికుని రెడీగా వుండు-" అని చెప్పాడు.

రెడీగా వుండి ఎక్కడికి వెళ్ళాలో- సుందరికి అడిగే అవకాశం అతను యివ్వలేదు-మెట్లుదిగి గబగబ వెళ్ళిపోయాడు. అతను వెళ్ళాక మళ్ళీ కిటికీ దగ్గరకు వెళ్ళింది సుందరి. బాబూ, తారా క్రిందకి దిగివచ్చి చెట్లని పరిశీలిస్తున్నారు - తార చేతులు త్రిప్పుకుంటూ, కళ్లు చికిలిస్తూ ఏమిటో చెబుతోంది. బాబు తల వూపుతున్నాడు.

లేత గులాబీ రంగు చీరె, చెవులకి ముత్యాల లోలకులు - వదులుగా అల్లి వొదిలేసిన జడా-తార బాగానే వుంది.

వాళ్ళు చెట్ల పరిశీలన పూర్తి చేసుకుని పైకి వెళ్ళేవరకూ అలాగే నిలబడి చివరికి నీరసంగా వంట గదిలోకివచ్చి భోజనానికి కూర్చుంది.

గుంటూరు పట్టణంలో నిక్షేపంలాంటి ఇల్లు. పల్లెటూళ్ళో పదెకరాల పొలం — పురుష లక్షణమైన ఉద్యోగం - ఇన్ని వున్నవాన్ని - సంసారం చక్కదిద్దుకోడం చేతకాక, వున్నదాంతో కాలక్షేపం చేయడం చేతకాక, అన్నయ్యల చదువులకోసం, అక్కయ్యల పెళ్ళిళ్ళకోసం - అమ్మ జబ్బులకోసం- కోటిరత్నాలనిక చీరెలు కొనడంకోసం- దాన్ని సినీమాలకి తిప్పడంకోసం- ఆస్తి నంతా తెగనమ్మాడు - అది జరక్కపోతే- నిక్షేపంగా ఓ పదివేలు కట్నం యిస్తే తనకీ బాబులాంటి భర్త వచ్చేవాడు కాదా! చిన్నప్పుడు తను మాత్రం పట్టు పరికిణీలు కట్టలేదా! పెద్ద వాళ్ళ అజాగ్రత్తకి పిల్లలు బాధపడాలి కాబోలు!

తన దాకా వచ్చేసరికి సూర్యారావు సంబంధమే చాలా గొప్పగా అనిపించింది నాన్నకి-

వెనక సెంటు భూమి- చదరపు గజం ఇల్లూ లేనివాడు- చిన్న ఉద్యోగంవాడు- సరసంగా కబుర్లయినా చెప్పని వాడు-

ఇలా ఆలోచన సాగుతూవుంటే సుంద

రికి తన సంసారం పట్ల విముఖత కలగ సాగింది-సూర్యారావు పైన అయిష్టత పెరగసాగింది. తన అంతస్తుకి అతడు తగిన వరుడు కాదనే నిశ్చయానికి ఆమె వచ్చింది. అతని పట్ల నిర్లక్ష్యం పెరగ సాగింది. సాయంత్రం నాలుగు గంటలవు తూండగా అన్న మాట జ్ఞాపకం వచ్చింది, అతను రెడీగా వుండమంటే తనెందుకు వుండాలి, హు ! తనసలు రెడీగా వుండనే వుండదు-తనకివ్వాళ తల నెప్పిగా వుంది-ఎక్కడికీ వెళ్ళదుగాక వెళ్ళదు.

అలాగ నిర్ణయించుకున్నాక ఆమెకి అతన్ని అవమానించానన్న సంతోషం కలిగింది-కానీ ఆమె ఆశించినట్లు సూర్యారావు నాలుగింటికి రాలేదు - అయిదింటికూడా రాలేదు - కనీసం తొమ్మిదింటికి కూడా రాలేదు-సుందరికి ముందు విసుగూ, కోపం

అఖిల భారత పాప్యులారిటీ పోటీ

ఎంట్రీ ఫీజు లేదు-మీరు బహుమతి గెలుపొందగలరు.

7	10	13	12
14	11	8	9
16	17	6	3
5	4	15	18



మొదటి బహుమతి : ఒక స్కూటరు వెస్పా లేక ఆల్విన్ రిఫ్రిజరేటరు. లేక టెలివిజన్ పెట్టు. రెండవ బహుమతి : ఒక టేపురికార్డరు లేక అటోమాటిక్ కెమెరా. మూడవ బహుమతి (100) టోయో జపాను మోడల్ 3 బ్యాండ్ అల్‌వరల్డ్ ట్రాన్సిస్టర్లు. ధర : రు. 275/- లోపగం ధర.

42 మొత్తముగల సమానా ప్రతి కుటుంబమునకు కావలసిన జీవిత కాలపు బహుమతి.

4 (నాలుగు) నుంచి 19 (పందొమిది) వరకుగల అంకెలను పై ఖాళీ గడులలో నిలువుగా, అడ్డముగా, అయిమూలగా ఎటు కూడినా మొత్తం 46 నలుబది ఆరు వచ్చునట్లు ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించి పూరించవలయును. ఎంట్రీలకు సాదా కాగితము ఉపయోగించాలి.

అఖరి పోస్టింగ్ తేది : 10-5-74 ఫలితం తేది : 12-5-74

పోటీకి నిబంధనలు : (1) ప్రమోటర్ల తీర్మానము న్యాయమైనది. మరియు చట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటీ విషయంలో ఇది ఒక ముఖ్యమైన షరతు. (2) ఎంట్రీల యొక్క క్రమమును అఫిషియల్ సీల్డు సొల్యూషన్‌తో సరిపోల్చి ఖచ్చితంగా చూడబడును. (3) నగదుగా ఏ బహుమతి ఇవ్వబడదు. (4) మొదటి బహుమతి : (1) అఫిషియల్ సొల్యూషన్‌తో సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (5) రెండవ బహుమతి : (1) పై మూడు అడ్డగడులు సమానంగా ఉన్నదానికి ఇవ్వబడును. (6) మూడవ బహుమతి : (100) మా అఫిషియల్ సొల్యూషన్‌తో ఏ వరుసతోనైనా. సంఖ్యతోనైనా సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (7) గెలుపొందినవారు సదరు బహుమతులు పొందుటకు పోస్టేజీ. ప్యాకింగ్, ఎక్సెస్ ఫీజు చెల్లించవలయును. (8) ఫలితముల కొరకు 45 పైసల స్టాంపులు పంపాలి. (9) కటింగ్ లేక నిబంధనల కాపీని భవిష్యత్తులో ఉపయోగార్థం ఉంచుకోండి.

DIRECTOR CONTEST DEPARTMENT

JAPAN ENTERPRISES (WAJ — 46)

P.O. BOX No. 1094, DELHI-6

ఆపైన అతనిపైన మరికాస్త నిర్లక్ష్యం కలిగాయి-

ఆరు గంటలకి తారా, బాబూ కలిసి కారెక్కి ఎటో వెళ్లారు - అందుకని కిటికీ దగ్గర ఎంతసేపు నిలబడ్డా ఆమెకి కాలక్షేపం కాలేదు-

పదిగంటలౌతుండగా వచ్చాడు సూర్యారావు-అతని చేతిలో ఏదో ప్రోనోట్ వుంది-

"సారీ. లేటయింది-కోపం వచ్చిందా?" అంటాడనుకుంది-అతనేమీ అనలేదు-అలవాటుగా బూట్లు విప్పుకుని కుర్చీకి చేరగిలబడి కూర్చున్నాడు-

"భోజనం వడ్డించెయ్యనా?" అని అడిగింది!

"అప్పుడే వద్దు-"

వెళ్ళి మంచదిమీద కూర్చుంది-

ఆమె ప్రక్కన మంచంమీద సగం చదివి పెట్టిన నవల వుంది.

అది తీసి చూసి, "ఎంతసేపూ ఆడవాళ్ళ గురించే వ్రాస్తారు- అసలు ఆడవాళ్ళకే విశాల హృదయం వుండదు-వాళ్ళు మనుష్యుల్ని మనుష్యులుగా గుర్తించి గౌరవించలేరు. వాళ్ళమీద వాళ్ళకి సానుభూతే తప్ప" అన్నాడు.

తృళ్ళిపడి తలఎత్తి చూసింది.

"నేను ఆస్తిలేని వాణ్ణనీ కారూ. మేడా లేనివాణ్ణనీ నీకు నిర్లక్ష్యం. నువ్వు ఎక్కువ కట్నం తేలేదనీ - నాతో సరదాగా, సరసంగా వుండవనీ నాకు కోపంలేదు. అయినా నన్ను నువ్వు గౌరవించవు — ఎందుకంటే నేను ఒట్టి గుమాస్తాని - గుమాస్తా కూడా మనిషేననీ — ప్రేమాస్పదుడేననీ - వాడికీ ప్రేమించే హృదయం వుంటుందనీ ఎప్పుడూ అనుకోవు.

"కట్నం తీసుకునే మగవాణ్ణి చూస్తే మీకు కోపం- తీసుకోని వాణ్ణి చూస్తే నిర్లక్ష్యం- మీ మీద అధికారం చలాయించేవాణ్ణి ఆడిపోసుకుంటారు-మిమ్మల్ని అభిమానించి గౌరవించేవాణ్ణి లక్ష్యపెట్టరు- ఇంక ఎవర్ని నమ్ముతారు మీరు? ఎవర్ని ప్రేమిస్తారు మీరు?"

ఆశ్చర్యంతో కళ్లు పెద్దవి చేసింది.

"చేతి నిండుగా పనీ- మెదడుకి పరిశ్రమా- పనిపట్ల గౌరవం- మానవతా దృష్టీ- ఇవి లేనివాళ్ళ మనస్సు భూతగృహంలా తయారౌతుంది. తన నీడచూసి తనే దడుసుకునే పరిస్థితి వస్తుంది, అంచేత ఇవ్వాళ్టి నుంచీ చదువు మొదలుపెట్టు."

సుందరి నోరు మెదపలేదు.

"నీకు నేనంటే గౌరవం లేదని పెళ్ళిలోనే తెలిసింది నాకు - అందుకే నీకు దూరంగా వుంటూ వచ్చాను,

కానీ - అమాయకురాలైన నిన్ను అజ్ఞానంలో నుంచి రక్షించి. వివేకవంతురాల్ని చెయ్యవలసిన బాధ్యత నాకుంది.

సుందరి తల వంచుకుంది.

"నువ్వు నేను చెప్పినట్లు నాలుగింటికి తయారుగా వుండవని నాకు తెలుసు - అందుకే నేను రాలేదు. కానీ ఈ రోజు నీ పుట్టిన రోజు పండగ అని తెలిసీ, ఇంకా ఎక్కువసేపు రాకుండా వుండలేక పోయాను-"

సుందరి ఉలిక్కిపడింది. తన పుట్టిన రోజా ఇవ్వాళ? అతనికెలా జ్ఞాపకం వుంది? సూర్యారావుపట్ల ఆమె అల్లుకున్న అభిప్రాయాలన్నీ తెగిపోతున్నాయి- అతను గుర్తుపెట్టుకున్న తన పుట్టినరోజుని తనే మర్చిపోయింది-

ప్యాకెట్ విప్పి గులాబిరంగు సిల్కు చీరె ఆమె భుజం చుట్టూ కప్పాడు-

"హ్యాపీ బర్త్ డే టూ యూ-"

ఆ చీర ఖరీదుకాదు- అది తెలిసే సందేశాన్ని - తద్వారా అతని హృదయ ఔన్నత్యాన్ని అంచనా వేసుకుంటూ తలవంచుకుని ప్రతిమలాగ నిలబడిపోయింది సుందరి. ★